ప్రజాశక్తి
శనివారం 5 ఏప్రిల్ 2025
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఆదాయం తగ్గుముఖం



- లక్ష్యం దాటని రిజిస్ట్రేషన్ శాఖ
- 2024-25 లక్ష్యం రూ.637.76 కోట్లు
- వచ్చిన ఆదాయం రూ.449.31 కోట్లు మాత్రమే

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మద్యం, రిజిస్ట్రేషన్ ఫీజులు ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ప్రధాన వనరులుగా ఉన్నాయి. స్థిరాస్తి వ్యాపారం ప్రభుత్వం ఆశించిన విధంగా పురోగతి లేకపోవడంతో భూముల విలువ పెంచినప్పటికి రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కృష్ణాజిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ లక్ష్యంలో 70.45 శాతం మాత్రమే ఆదాయం సమకూరింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఆదాయంలో పెరుగుదల స్వల్పంగానే ఉంది.

గడిచిన ఆర్థిక సంవత్సరంలో కృష్ణాజిల్లాలో 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రూ.637 కోట్ల 76 లక్షల 84 వేలు వార్షిక ఆదాయం లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ణయించింది. 2024 జనవరి ఒకటో తేదీ నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.449 కోట్ల 31 లక్షల 24 వేలు ఆదాయం సమకూరింది. లక్ష్యంలో 70.45 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంకన్నా రూ.26 కోట్ల 39 లక్షల 07 వేలు అదనపు ఆదాయం సమకూరింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.531 కోట్ల 68 లక్షల 17 వేలు లక్ష్యంగా నిర్ణయించగా 422 కోట్ల 92 లక్షల 17 వేలు ఆదాయం సమకూరింది. కేటాయించిన లక్ష్యంలో 79.59 శాతంగా ఉంది.

మూడు కార్యాలయాల్లోనే ఆదాయం

చల్లపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రూ.13 కోట్ల 40 లక్షల 14 వేల లక్ష్యాన్ని నిర్దేశించగా రూ.11 కోట్ల 17 లక్షల 39 వేలతో 83.38 శాతం, పామర్రు రూ. 20 కోట్ల 25 లక్షల 76 వేలుకు రూ.16 కోట్ల 56 లక్షల 47 వేలతో 81.77 శాతం, ఉయ్యూరులో రూ. 45 కోట్ల 85 లక్షల 89 వేలు లక్ష్యానికి రూ. 37 కోట్ల 19 లక్షల 37 వేలతో 81.10 శాతం ఆదాయం సమకూరింది.

స్థిరాస్తి వ్యాపారానికి ఊపు ఇవ్వని అమరావతి

రాజధాని అమరావతి నిర్మాణానికి భారీగా నిధులు తెచ్చాం. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు, విజయవాడ తూర్పు బైపాస్, నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు తీసుకు వస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఈ ప్రచారం ప్రభుత్వం ఆశించిన విధంగా స్థిరాస్తి వ్యాపారానికి ఊపు ఇవ్వలేదు. రాజధాని ప్రాంత విమానాశ్రయం, ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలోని రిజిస్ట్రేషన్‌లను పరిశీలించినప్పుడు ఈ విషయం తేటతెల్లం అవుతుంది. రాజధాని ప్రాంతంలోని గన్నవరంలో రూ.131 కోట్ల 72 లక్షల 36 వేలు ఆదాయం లక్ష్యంగా నిర్ణయించగా రూ.90 కోట్ల 44 లక్షల 88 వేలతో 68.67 శాతం, కంకిపాడులో రూ.166 కోట్ల 12 లక్షల 61 వేలు లక్ష్యానికి రూ.131 కోట్ల 37 లక్షల 65 వేలతో 79.08 శాతం మాత్రమే ఆదాయం సమకూరింది. జిల్లా కేంద్రం మచిలీపట్నంలో 60.52 శాతం, మరో ముఖ్యపట్టణం గుడివాడలో లక్ష్యంలో 62.74 శాతం సమకూరింది. బంటుమిల్లిలో 50.80 శాతం, అవనిగడ్డలో 53.45 శాతం, కౌతవరంలో 59.46 శాతం చొప్పున అత్యల్ప ఆదాయం వచ్చింది.



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జగ్గయ్యపేట, నందిగామ ఎంఎల్‌ఎలు తాతయ్య, సౌమ్య

నేడు చంద్రబాబు పర్యటన

ముప్పాళ్లలో ప్రజావేదిక నిర్వహణ

ప్రజాశక్తి-నందిగామ

చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలో శనివారం నిర్వహించే ప్రజావేదిక కార్యక్రమానికి సిఎం చంద్రబాబు హాజరుకానున్నారు. బహిరంగ సభ సందర్భంగా అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం 10.15 గంటలకు చంద్రబాబు తాడేపల్లి కరకట్ట నుండి హెలికాప్టర్ ద్వారా బయల్దేరి నందిగామ నియోజకవర్గం ముప్పాళ్ల గ్రామానికి ఉదయం 10.45 గంటలకు చేరుకుంటారు. తొలుత ముప్పాళ్ల గురుకుల పాఠశాల సందర్శిస్తారు. 11.30 గంటలకు బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించి బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం ముప్పాళ్ల గ్రామంలో పర్యటించి తిరిగి 4.15 గంటలకు మంగళగిరి చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శుక్రవారం హెలిప్యాడ్ ట్రయల్ రన్ నిర్వహించారు. సిఎం సభా ఏర్పాట్లను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కూటమి నాయకులు పర్యవేక్షించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చంద్రబాబు మీటింగు వేదికను దగ్గరుండి ఏర్పాటు చేయించారు. పెద్ద సంఖ్యలో జనాభా కూర్చునే విధంగా టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేశారు. నందిగామ ఏరియా ఆసుపత్రిని డిఎంహెచ్ఒ సుహాసినితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సిఎం పర్యటన సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు. నందిగామ నుండి చందర్లపాడు వెళ్లే వాహనాలు చందర్లపాడు, చింతలపాడు, ఏటూరు, తోటరాలపాడు వైపు నుండి వచ్చే వాహనాలు తొర్లపాడు మీదుగా కంచెల గ్రామం నుండి కీసర నందిగామ, విజయవాడ వైపు వెళ్లే విధంగా సూచనలు చేశారు. నందిగామ నుండి తోటరావులపాడు వైపు వెళ్లే వాహనాలు చందాపురం, కేతవీరునిపాడు, తోర్లపాడు మీదుగా వెళ్లే విధంగా ప్లాన్ చేశారు. నందిగామ నుండి చందర్లపాడు వైపు వెళ్లే వాహనాలు డివిఆర్ కాలనీ, అడివిరావలపాడు, కోనేయపాలెం, బొబ్బిళ్లపాడు మీదుగా చందర్లపాడు వైపు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు.



తడిసిన పొగాకును చూపుతున్న రైతులు

పొగాకు రైతుకు వర్షం దెబ్బ

ప్రజాశక్తి-గన్నవరం

పొగాకు రైతులను అకాల వర్షం నిండా ముంచింది. ఆరబెట్టిన పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టం భారీగా ఉంటుందని మదనపడుతున్నారు. గన్నవరం మండలం బిబి గూడెం రైతు గొంది వెంకట శోభన చలపతిరావు నాలుగు ఎకరాలలో పొగాకు సాగు చేయగా ఎకరానికి 40 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. క్వింటాకు రూ.15 వేలు చొప్పున ధర పలుకుతుంది. పంట అమ్మే సమయంలో అకాల వర్షం వచ్చి పొగాకు తడిసిపోయిందని సుమారు రూ.6 లక్షలు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీబీ గూడెం రైతు తమ్మిశెట్టి రఘుబాబు మూడు ఎకరాలు పంట వేయగా 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. పంట ఆరబెట్టిన సమయంలో తడిసిపోయి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. గొల్లనపల్లి రైతు యలమదల సుబ్బారావు నాలుగు ఎకరాలు వేయగా 35 క్వింటాళ్ల పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం వచ్చి ముంచిందని ఆవేదన చెందారు. ప్రభుత్వం తడిసిన పొగాకును కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. బిబి గూడెం, గొల్లనపల్లి గ్రామంలోని తడిస్సిన పొగాకును గన్నవరం మండల వ్యవసాయాధికారి వై.రజిని శుక్రవారం పరిశీలించారు. పంట మొక్కలు ఉండి నేలమట్టం అయితే ప్రభుత్వానికి నివేదించడానికి వీలు ఉందని చెప్పారు. పొగాకును తాళ్లతో కట్టి అమ్మకానికి సిద్ధంగా ఉన్న దానికి నష్టపరిహారం రాదని తెలిపారు. రైతులు ఎకరానికి (మిగతా 2లో)

వ్యవసాయాన్ని కార్పొరేట్ల నుంచి కాపాడాలి
6లో

సహకార రంగంతోనే అసమానతలు తొలగింపు

విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రాఘవేంద్రరావు



విజయవాడ : సమాజంలో రోజు రోజుకు పెరిగిపోతున్న అసమానతలను రూపుమాపాలంటే సహకార వ్యవస్థ బలోపేతంతోనే సాధ్యమని, అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ వ్యవస్థలో యువత, విద్యార్థుల భాగస్వామ్యం పెరగాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్, ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా పాటించాలని సూచించిన నేపథ్యంలో కెఎల్ యూనివర్సిటీలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, కెఎల్ విశ్వవిద్యాలయంలోని బీబీఏ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 'సహకార రంగంలోనే అందరి అభివృద్ధి' అనే అంశంపై శుక్రవారం విద్యార్థులతో సదస్సు జరిగింది. కేఎల్‌యూ బీబీఏ విభాగ అధిపతి డాక్టర్ పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన 400 మంది విద్యార్థుల హాజరైన సదస్సులో రాఘవేంద్రరావు మాట్లాడుతూ సమాజ పరిణామక్రమంలో సహకార వ్యవస్థ అత్యంత కీలకమని, ఇది లేని సమాజాన్ని ఊహించుకోవడం కష్టమన్నారు. 'ఒక్కరి కోసం అందరూ.. అందరి కోసం ప్రతి ఒక్కరూ' అన్న సహకార సూత్రం ఆధారంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆవిర్భావానికి ముందు నుంచే సేవలు అందిస్తున్న సహకార సంస్థలు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందునే ఐక్యరాజ్యసమితి రెండవసారి 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సంవత్సరంగా ప్రకటించడాన్ని గమనిస్తే సహకార వ్యవస్థ ప్రాధాన్యత అర్థమవుతుందన్నారు. 40 సంవత్సరాల క్రితం వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి చిన్నదిగా ఉన్న ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ సభ్యుల నమ్మకం, ఉత్తమ సేవలతో నేడు రూ.7,7,91 కోట్ల టర్నోవర్, 1,11,593 మంది షేర్ హోల్డర్స్, రూ.389 కోట్ల మూలధనంతో భారతదేశంలోని 1500 అర్బన్ సహకార బ్యాంకుల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఆర్బీఐ నివేదిక ప్రకారం మూలధనం విభాగంలో దేశంలోనే మూడవ స్థానంలోనూ, మరికొన్ని విభాగాల్లో మొదటి 15 స్థానాల్లో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ నిలిచి ఉందన్నారు. విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నన్నపనేని అంజయ్య మాట్లాడుతూ మానవ మనుగడ సహకార వ్యవస్థతోనే ముడిపడి ఉందని, ప్రజాస్వామ్య బద్ధంగా నడుస్తున్న సహకార సంస్థల్లో యువత భాగస్వామ్యం కావడంతో మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. సహకార వ్యవస్థలు బలంగా ఉన్న దేశాల్లో ప్రజల జీవన ప్రయాణాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'భారతదేశ ఆర్థిక వ్యవస్థ- సహకార రంగం పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు చలసాని రాఘవేంద్రరావు మెమెంటో, సర్టిఫికెట్లను అందజేశారు. ముఖ్యఅతిథి రాఘవేంద్రరావును కేఎల్ యూనివర్సిటీ తరపున జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు చిన్నం కోటేశ్వరరావు, పొట్లూరి వెంకట రమణరావు, బ్యాంక్ డిప్యూటీ సీఈవో మరువాడ గణేష్‌కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కేఎల్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఓడీ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, విద్యార్థులకు చిన్నతనంలోనే సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వివిధ వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి వారిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ చిన్నపిల్లల్లో చైతన్యం కల్పించడం ద్వారా వారు వారి తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు, అవగాహన కల్పిస్తారని వారి ద్వారా సమాజానికి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై అమూల్యమైన సందేశం వెళ్తుందని తెలిపారు. వివిధ రకాల పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి పాల్గొన్నారు.

అగ్నిమాపక అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శుక్రవారం అశ్వా మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, గవర్నర్ పేట మరియు మేరీ స్టెల్లా కాలేజ్, ఆర్‌టిసి కాలనీ,బెంజ్ సర్కిల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ తనిఖీలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

పొగాకు రైతుకు వర్షం దెబ్బ

లక్ష రూపాయలు ఖర్చు అయిందని ప్రభుత్వం ఆదుకోకపోతే అప్పులతో ఆగచాట్లు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల్ని ఆదుకోవాలి

సూరగాని సాంబశివరావు, రైతు సంఘం కార్యదర్శి.

పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

అవనిగడ్డ సబ్‌జైలు తనిఖీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ సబ్ జైలును జడ్జి లంకా గోపీనాథ్ తనిఖీ చేశారు. శుక్రవారం సాయంత్రం జైలును సందర్శించి ఖైదీలను కలసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకొని ఖైదీల సంఖ్యను రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా రేషన్ రూమును తనిఖీ చేయడంతో పాటు వారికి అందజేస్తున్న ఆహారానికి సంబంధించిన వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపర్డెంట్ కే వెంకటేశ్వరరావు, న్యాయవాదులు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి- తాడేపల్లి



ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి 122 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, ఏమీల నరసింహారావు, ఎన్ దుర్గారావు, యూనియన్ నాయకులు కే స్టీవెన్, కెఆదినారాయణ, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఈ ప్రాంతంలో ప్రచారం నిర్వహించినప్పుడు తాము అధికారంలోకి వస్తే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, టి.నాగేశ్వరరావు, ఎస్.కె. ఇమాంబీ, డి సువర్ణలాదేవి, టి.దుర్గాభవాని, డ.మల్లేశ్వరి, ఈ సారమ్మ, ఎం.శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే మురుగు నీరు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

మండల కేంద్రమైన మోపిదేవిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. పాత పోస్ట్ ఆఫీస్ పరిసరాలలో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రవహిస్తోంది. గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం మురుగునీరు పోవడానికి వీలుగా తూము ఏర్పాటు చేశారు. అయితే ఇళ్లలోంచి బయటకు వచ్చే నీటి ప్రవాహం ఎక్కువగా ఉండి తూము సామర్ధ్యం చాలకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి వచ్చేస్తుంది అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పదేపదే సమస్య పునరావతం కావడంతో శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజీ నిర్మించడానికి కృషి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కెఎల్‌యులో అంతర్జాతీయ మహిళా సమ్మిట్

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్



జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా సమ్మిట్ ను ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు, కెఎల్ యు ప్రతినిధులు

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా సమ్మిట్ కెఎల్ ఉమెన్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరయిన పలువురు మహిళా మణులతో కలిసి ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా 1.మహిళల ఆరోగ్యం మరియు వారి శ్రేయస్సు, 2.నూతన ఆవిష్కరణలలో మహిళల పాత్ర మరియు టెక్నాలజీ, 3. మహిళా సాధికారత, రాబోయే తరానికి మహిళా నాయకత్వం, 4. వ్యవస్థాపకత మరియు వ్యాపారాలలో మహిళల పాత్ర, 5.విద్య మరియు నైపుణ్యాభివృద్ధిలో మహిళలు, 6.లింగ సమానత్వం మరియు చేరిక, 7.మహిళల హక్కులు మరియు సామాజిక న్యాయం వంటి ఏడు అంశాలపైన వస్తృత స్థాయి, బృందాలుగా చర్చలు జరిపారు. ఈ సదస్సుకు గుంటూరుకు చెందిన సమగ్ర ఆసుపత్రిలోని కన్సల్టెంట్ న్యూరాలజిస్టు డాక్టర్ కె.నీరజ, యుఎస్ఎ సాన్ డియగో యూనివర్శిటీ డీన్ డాక్టర్ మహా శ్వేత సర్కార్, కాసా ఎలైట్ డైరెక్టర్ ప్రీతి కొరటాల, రాష్ట్ర విపత్తుల శాఖ మేనేజర్ యశశ్విని పెద్ది, చినోయ్ డిజైన్ మేనేజింగ్ డైరెక్టర్ సాందీపని వజ్జ, అఖిల భారత సైకాలజికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు కె.లక్ష్మి తులసిబాయి, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు బల్లినేని కీర్తి, హెూప్ విన్ ఆసుపత్రుల వ్యవస్థాపక సిఇఒ ఎండి.షమా సుల్తానా, ది స్టేమ్ మేకర్ వ్యవస్థాపక సిఇఒ ఆషా క్రాంతి నందిగం, ఏపీ హైకోర్ట్ న్యాయవాది అనుపమ దార్ల,కెఆర్ఆర్ ఇన్నోవేషన్ డైరెక్టర్ సిఇఒ రష్మిత రావు,లిటిల్ బ్లాక్ స్టార్ కో ఫౌండర్ తిరుమల శెట్టి మేఘన, సేఫ్ మరియు ఫన్ టైమ్ ఉపాధ్యక్షురాలు సుమ అట్లూరి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అంతర్జాతీయ మహిళా సమ్మిట్ చైర్ పర్సన్ డాక్టర్ రూత్ రమ్య మాట్లాడారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, వర్శిటీ ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్ జగన్నాథరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం కార్యదర్శి శ్రీమతి కోనేరు శివకాంచనలత గారు, కెఎల్ ఇఎఫ్ బోర్డు సభ్యులు శ్రీమతి కోనేరు నిఖిల, దివ్య, వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగన్నాథ రావు, ప్రో వి.సి. డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర రావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, చైర్ పర్సన్స్ డాక్టర్ రూత్ రమ్య, డాక్టర్ ఐ.గోవర్దిని, డాక్టర్ సిహెచ్. శ్రీకావ్య, కన్వీనర్లు డాక్టర్ కె.సోని,డాక్టర్ హరిత, డాక్టర్ ఎ.ప్రియా, డాక్టర్ పి.లక్ష్మీప్రసన్న, డాక్టర్ వి.సైలజ, డాక్టర్ పి.రాజారాజేశ్వరి, డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ కోనేరు స్వప్న తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో కరపత్రాలు పంచుతున్న దృశ్యం

వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : లౌకిక విలువలను, మైనారిటీ హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం చల్లపల్లి మండలం పరిధిలోని నారాయణరావు నగర్‌లో గల జామియా, గౌసియా మసీదులలో శుక్రవారం సిపిఎం, కాంగ్రెస్ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా పరిగణించ బడతాయని వాటి స్వభావాన్ని మార్చేది కానీ ఒక్కరికి లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ సవరణ చేశారన్నారు. భారత రాజ్యాంగంలోని 25, 29, 30 నిబంధనలకు వ్యతిరేకంగా చట్టం చేయబడిందని దీనివల్ల మసీదులు, దర్గాలు, స్మశానాలు ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సవరణ బిల్లును ముస్లింలతో పాటు లౌకిక శక్తులు అందరూ ఐదు సమైక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరిముల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్, ముస్లిం మైనార్టీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** లౌకిక విలువలను మైనార్టీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి హిందు మతోన్మాద ఎజెండా కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు నీలం మురళీకష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : రోజుకు 370 రూపాయలు వేతనంతో ఉపాధి హామీ పనుల ద్వారా పేదలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు మోపిదేవి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రావి దుర్గావాణి పేర్కొన్నారు. ఎంపీపీ శుక్రవారం మోపిదేవి వార్పు బీసీ హాస్టల్ వెనక రైతులకు సంబంధించిన పంట భూముల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించారు. ఎంపీడీవో జంగల్ స్వర్ణ భారతి, మోపిదేవి సర్పంచ్ నందిగం మేరీ రాణి, ఈవో పీ ఆర్ డి కమ్మిలి బాలా త్రిపుర సుందరి, మోపిదేవి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సీజ్ చేసిన వేలకొద్దీ అక్రమ మద్యం బాటిల్స్ ను, నాటు సారాను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణ మైదానంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, పర్యవేక్షణలో రోడ్ రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుమారు 28 లక్షల,97,వేల రూపాయల విలువగల 814 కేసులలో 15,280 మద్యం బాటిల్స్ ను, 65 కేసులలో 684.83 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశామన్నారు. జిల్లాలో నాటు సారా మరియు అక్రమ మద్యం నిర్మూలనకు ఇంకా సమర్థవంతమైన ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తామనిస్పష్టం చేశారు. ఎవరైనా అక్రమ మద్యం రవాణా విక్రయాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణా, విక్రయాలు, నాటుసార తయారీకి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్- 14405, డయల్ 100,112, సమీప పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని, ఆలా అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతా యాన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు , అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ బి.సత్యనారాయణ , సబ్ డివిజనల్ డిఎస్పీలు సిహెచ్ రాజా , టి. విద్య శ్రీ , వి.ధీరజ్ నీల్ , సిహెచ్ శ్రీనివాసరావు , డిటిసి డిఎస్పి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ధ్వంసం చేస్తున్న మద్యం బాటిళ్లు

సమస్యల పరిష్కారంపై అలసత్వం వద్దు : ఎంపిపి

ప్రజాశక్తి-తోటవల్లూరు : ప్రజా సమస్యలపై అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎంపీపీ ఈడుపుగంటి రాజా మణి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ అభివద్ధి కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను వివరించారు. జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ రాజామణి మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయని అధికారులు పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. ఏ గ్రామంలో ఎక్కడ ఎన్ని బెల్ట్ షాపులు ఉన్నాయి అనే విషయం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి పూర్తిగా తెలిసినప్పటికీ వాటిని నియంత్రించడం లేదని అన్నారు. తోట్లవల్లూరులో జిల్లా పరిషత్ హైస్కూలు సమీపంలో, దేవాలయం దగ్గర బెల్ట్ షాపు నిర్వహిస్తున్నప్పటికీ దాని మీద ఏ విధమైన చర్య తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవర్ లోడ్తో లారీలు 45 టన్నుల వరకు ఇసుకను తరలిస్తున్నప్పటికీ ఒక్క అధికారి వాటిపై చర్యలు తీసుకోవటం లేదనిఅన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను అక్రమంగా దోచుకుపోతున్నప్పటికీ వాటిపైన నియంత్రణ లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారుల అలసత్వం లేకుండా ప్రజల కోసం పనిచేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేయాలని కోరారు. సూపరిండెంట్ ఇంచార్జ్ ఎంపీడీవో ఉదయభాస్కర్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని నందివాడ గ్రామంలో బ్యాంక్ సెంటర్‌లో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్, పూర్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి భద్రాచలంకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా మచిలీపట్టణం నుండి భద్రాచలం స్పెషల్ బస్సులు శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ పెద్దిరాజు తెలియజేశారు. రెండు అల్ట్రా డీలక్స్ బస్సులు ఉదయం ఎనిమిది గంటలకు ఒకటి, రాత్రి11 గంటలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు పెద్దలకు ఛార్జి : 400 రూపాయలు కాగా పిల్లలకు 200 రూపాయ లుగా ఉంటుందని చెప్పారు సీట్లు రిజర్వేషన్ కొరకు మచిలీపట్నం రిజర్వేషన్ కౌంటర్ చరవాణి 8808807789 నెంబర్ కు ఫోన్ చేసి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ : పెడన నియోజకవర్గంలో పెడన టౌన్ అగస్తేశ్వరాపురనికి చెందిన రౌతుల రాఘవమ్మకి రూ.81101 రూపాయలు, గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి చెందిన బొడ్డు బాల మల్లేశ్వరి కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.2,56,000 సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారుల సహకార సంఘాల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి అమలు జరుగుతున్నాయని కష్ణాజిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగ రమేష్ తెలిపారు. శుక్రవారం మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఏ నాగరాజుతో కలిసి అవనిగడ్డలోని మత్స్య శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారిని కలిసిన మత్స్యకారుల సహకార సంఘాల నాయకులతో మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారుల సహకార సంఘాల బలోపేతానికి కషి చేస్తున్నామన్నారు. టిడిపి బీసీ ఫెడరేషన్ అగ్నికుల క్షత్రియుల విభాగం కష్ణా జిల్లా కన్వీనర్ లకనం నాగాంజనేయులు, నాయకులు రేవు సువర్ణ రాజు, కర్రీ కష్ణమూర్తి, నాగిడి తాతారావులు ఈ ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న వత్తిపరమైన సమస్యలను జాయింట్ డైరెక్టర్ ఏ నాగరాజు దష్టికి తీసుకురాగా అధికారులతో సంప్రదించి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మత్స్య శాఖ ఏడి ఆర్ ప్రతిభ ఎఫ్డిఓ సునీత పలువురు వీఎఫ్ఏలు పాల్గొన్నారు. ఎన్నికై తొలిసారి అవనిగడ్డ మత్స్య శాఖ కార్యాలయానికి విచ్చేసిన కొక్కిలిగడ్డ నాగ రమేష్ ను కార్యాలయం సిబ్బంది మత్స్యకార సంఘాల నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు.



నాగ రమేష్ ను సత్కరిస్తున్న దృశ్యం

పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామాల్లో పారిశుధ్యం పనులను వేగవంతం చేయాలని, తడిపొడి చెత్తలను వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని పమిడిముక్కల ఎంపిడిఒ డి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మండల అభివద్ధి కార్యాల యంలో జిల్లా పంచాయతీ కార్యర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని అన్నారు. మంటాడ, తాడంకి, కష్ణాపురం తదితర పెద్ద గ్రామాల్లో పారిశుధ్య పనులతోపాటు వేసవి దృష్ట్యా తాగునీరు సమస్య రాకుండా చూడాలని అన్నారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు తాళ్లూరు వెంకటరమణ, ప్రసాద్ , స్వామి, రమేష్, లక్ష్మి భవాని పాల్గొన్నారు

బంగారం షాపులో చోరీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో నూతనంగా ప్రారంభించిన మలబార్ గోల్డ్ షోరూంలో ఈనెల మూడో తేదీ దొంగతనం జరిగినట్లు మేనేజర్ గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోల్డ్ షోరూం మేనేజర్ తాడి గంగరాజు కథనం మేరకు గురువారం రాత్రి షాప్ కట్టేసేటప్పుడు లక్ష ఇరవై వేల రూపాయలు విలువ చేసే బంగారు కడియం గల్లంతు అయినట్లు గుర్తించారు. సీసీ కెమెరాలు పరిశీలించగా మాస్కు ధరించిన అగంతకుడు ఈ చోరీకి పాల్పడి ఉంటాడని అనుమానంతో మలబార్ గోల్డ్ షోరూం మేనేజర్ ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు ఆధ్వర్యంలో ఆర్ పేట ఎస్సై మాణిక్యమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

కారుణ్య నియామకపత్రం అందజేత

ప్రజాశక్తిలి- కలక్టరేట్ (కృష్ణా) : కష్ణా జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం లో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది మే నెల 6వ తేదీన రహదారి ప్రమాదంలో మరణించిన మురాల. వెంకటేశ్వరరావు భార్య వీరమల్లు.రాజేశ్వరికి కారుణ్య నియామకం ప్రకారం కృష్ణా జిల్లా పోలీసు కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి వి నాయుడు , అడిషనల్ ఎస్పి ఏ ఆర్ బి. సత్యనారాయణ, ఏవో ఎం ఎం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు విడుదల చేయాలని వినతి

పజాశక్తి-బంటుమిల్లి : ఉపాధి హామీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని బంటుమిల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవోకి అర్జీ శుక్రవారం అందించారు. మండల పరిధిలో ఉపాధి హామీ కూలీలకు గత 14 వారాలుగా బిల్లులు పడలేదని డబ్బులు లేక ఉపాధి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బిల్లులు వేసి వాళ్లని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు నాగరాజు, ఎంట్ర పాటీ శ్యాము, ఎంట్రపాటి రాంబాబు, పొదిలి వెంకన్న, అజయ్ గౌస్ పాల్గొన్నారు



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భారతి విద్యానికేతన్ వార్షికోత్సవం

ప్రజాశక్తి గూడూరు : విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలు పెంపొందేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు అన్నారు. గూడూరు మండలం రామన్నపేట గ్రామంలోని భారతి విద్యానికేతన్ 24వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా జరిగిన సభలో పెద్దిరాజు మాట్లాడుతూ పట్టుదలతో విద్యని అభ్యసిస్తూ క్రమశిక్షణ కలిగి ఉంటే మీరు మంచి ఉన్నత స్థాయికి వస్తారని విద్యార్థులకు సూచించారు. అలాగే చిన్ననాటి నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని,మహనీయుల కషి త్యాగాలను విద్యార్థులకు బోధించి స్ఫూర్తినివ్వాలన్నారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అభిరుచి ఉన్న క్రీడా, సాంస్కృతిక రంగాలలో కూడా చురుగ్గా పాల్గొవాలని వాటి ద్వారా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మినీ మోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - మైలవరం : గ్రామీణ ప్రాంత యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ ఫెస్ట్‌కు విశేష స్పందన లభించింది. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జెకెసి (జవహర్ నాలెడ్జ్ సెంటర్) ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ జాబ్‌ఫెస్ట్‌లో 21 కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి 160 మంది అభ్యర్థులు హాజరయ్యారు. తొలి విడతగా 58 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి డాక్టర్ లక్కిరెడ్డి అనిమిరెడ్డి చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. యువతకు ఉపాధి కల్పించడమే తమ విద్యాలయ ప్రధాన లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వేంకటాద్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు ఎపిఎస్ఎస్‌డిసి సిబ్బంది మోహన్, అశోక్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు స్వామి మృతి



ప్రజాశక్తి - మైలవరం : మైలవరం మండలం మొరుసుమల్లి గ్రామ శాఖ సిపిఎం కార్యదర్శి మంద స్వామి గురువారం అనారోగ్యంతో ఇంటి వద్ద మరణించారు. సిపిఎం మైలవరం మండల కమిటీ కార్యదర్శి సిహెచ్.సుధాకర్, మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకుడు వజ్రాల వెంకటరెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావులు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందా స్వామి 15 సంవత్సరాలు పనిచేశారని, పేదల సమస్యల కోసం వాటి పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు న్యాయవాది రావూరి రమేష్ బాబు, వెంకటేశ్వరరావు, మందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

8న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలో బిసి, ఇబిసి, కమ్మ, వైశ్య కార్పొరేషన్ల ద్వారా రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 8న ఇంటర్వులు నిర్వహిస్తున్నట్లు ఇబ్రహింపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత శర్మ తెలిపారు. అభ్యర్థులు రెండు జతలు అప్లికేషన్లు, ఫోరమ్‌లు రేషన్ కార్డులు కులధృవీకరణ పత్రాలు ఆధార్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ ఫొటోలు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్‌లను ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 8 ఉదయం 10 గంలకు హాజరు అవ్వవలసినదిగా కోరారు.

టిప్పర్ల అతివేగంతో ప్రమాదాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జాతీయ రహదారిపై టిప్పర్ల రాకపోకలతో ప్రమాదకర వాతావరణం నెలకొంటోంది. ప్రమాద నివారణ కోసం ఇబ్రహీంపట్నం పోలీసులు రోడ్లపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే అవే బారికేడ్లను తప్పించడానికి టిప్పర్లు వేగంగా వెళ్తున్న క్రమంలో టిప్పర్లలో నుంచి కంకరు రోడ్డుపై పడుతోంది. రోడ్డుపైపడిన ఆ కంకర ద్విచక్రవాహనాలకు ప్రమాదకరంగా మారుతోంది. కంకర తోలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు మీద ప్రయాణించాల్సి వస్తుందని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు.

నిందితునికి జైలు

ప్రజాశక్తి - విజయవాడ : బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష , రూ.20 వేలు జరిమానా న్యాయస్థానం విధించింది. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నబట్టీల సెంటర్ ఏరియాలో నివాసముంటున్న ఫిర్యాది రెండో కుమార్తె (17 సం) ఒక ప్రవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. ఫిర్యాది ఇంటి పక్కనే నివాసముండే శీలం రమేష్ అనే యువకుడు సదరు బాలికకు ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని, మాయమాటలు చెప్పి 2019 జులై3న కళాశాల వద్దకు వెళ్లి బాలికను అన్నవరం తీసుకెళ్ళి పెళ్లి చేసుకుంటానని చెప్పి బైక్‌పై ఎక్కించుకొని అన్నవరం తీసుకు వెళ్లకుండా అమలాపురం తీసుకువెళ్లి బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. విచారణ అనంతరం నిందితుడు శీలం రమేష్ (25)పై నేరం బుజువైనందున శుక్రవారం విజయవాడ పోక్సో కోర్టు జడ్జి వి.భవానీ నిందితుడికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధించారు.

ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాల్ని వ్యతిరేకించండి



మాట్లాడుతున్న వరప్రసాద్

విజయవాడ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నూతన ఆర్థిక విధానాల్ని వ్యతిరేకించాలని పెన్షన్ విధానంలో మార్పులు చేస్తూ దొడ్డిదారిన గుట్టుచప్పుడు కాకుండా పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లు పెట్టారని ఆలిండియా బి ఎస్ ఎన్ ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి వి.వర ప్రసాద్ అన్నారు. అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక రఘురామ వేదికలో నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పదేళ్లకు జరిగే వేతన సవరణలో ఉద్యోగులకు పెరిగే వేతనాలకు తగ్గట్టుగా పెన్షన్‌లో కూడా పెంపుదల జరిగే మార్పులు చేస్తూ 2026 నుండి రిటైర్ అయ్యే వారికి మాత్రమే వేతన సవరణ అవకాశం కల్పిస్తున్నట్లు ఉందన్నారు. పాత పెన్షనర్స్‌కు మాత్రం మార్పులు లేని విధంగా లక్షలాది మంది పెన్షనర్స్ మెడకు ఉరితాడు వేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న డిసెంబర్ 17 పెన్షనర్స్ డే హక్కుల్ని కాలరాస్తున్నారని విమర్శించారు. ఈ చట్టం అమల్లోకి వస్తే అన్ని రంగాల ఉద్యోగులకు ఇది శాపంగా అవుతుందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి సి.భాస్కరరావు, సర్కిల్ కార్యదర్శి టి.ఆశీర్వాదం, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పెన్షన్ పత్రాల్లో ఆధార్ కార్డులో, బ్యాంకులో పుట్టినతేదీ ధృవీకరణ వివరాలు సక్రమంగా లేనందున అనేకమంది ఇబ్బందులు పడుతూ ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కె.పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా సలహాదారులు డి.దుర్గారావు కోశాధికారి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణపై నిరసన



నిరసన తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడ సింగ్‌నగర్ మదీనా మసీదు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఆ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ మతతత్వ విధానాల్ని అనుసరిస్తున్నారని వక్ఫ్‌బోర్డు ఆస్తులను కొల్లగొట్టే దానికోసం చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారని అన్నారు. లౌకిక పార్టీలని చెబుతున్న టిడిపి, జనసేన పార్టీలు వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకుమద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు మాట్లాడుతూ ఈచట్టం సవరణలు సుప్రీం కోర్టు తీర్పుల ఉల్లంఘన అన్నారు.ముస్లింల, క్రైస్తవుల ఆస్తులు అన్యాక్రాంతం చేసేందుకు ఈ చట్ట సవరణ బిల్లు తెచ్చిందన్నారు. రాబోయే కాలంలో విశాల ఐక్య వేదికలు నిర్మించిమతతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు ఈ నిరసనలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్.కె నిజాముద్దీన్, ఎస్.కె రసూల్, ఎం. నాగార్జున, ఎ.పున్నారావు,జి. వెంకటేశ్వరరావు(కొండ)కె. మురహరి, సి. హెచ్ నాగార్జున పాల్గొన్నారు.

మండల పరిషత్ పాఠశాలలో ఫేర్‌వెల్ డే

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో ఫేర్‌వెల్ డే కార్యక్రమాలను, ముందస్తు శ్రీరామ నవమి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యాకమిటీ చైర్మన్ మార్తి నరేష్, అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండ్రాయి ప్రధానోపాధ్యాయులు డి.సైదులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండ్రాయి హరిజన వాడు ప్రధానోపాధ్యాయులు బియ్యాల రామారావు హాజర య్యారు. పిల్లలందరికీ స్వీట్లు, పానకం అందించారు. తద నంతరం బాల, బాలికలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, సుబ్బారావు, రమాదేవి, దేవదానం, పద్మావతమ్మ, ఉపాధ్యాయులు కృష్ణంరాజు, సి.ఆర్.పి.రామ్ ప్రసాద్, విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, వంట ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామంలో జయప్రద పౌండెషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్యశిబిరంలో శంకర్ కంటి నేత్రలయం, రోటరీ క్లబ్ అమరావతి వైద్య బృందం వారితో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 260 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. 150 మందికి మందులు, 130 మందికి కళ్ళజోళ్ళు అందించారు. కంటి ఆపరేషన్ అవసరం అయిన 86 మందికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేయించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసింహారావు, ముల్లంగి రామకృష్ణ రెడ్డి, ముత్తవరపు వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చికిత్సలో 'స్టెమ్ సెల్స్' పాత్ర కీలకం



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.దుర్గా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అనేక వ్యాధుల చికిత్సలో స్టెమ్ సెల్స్ విప్లవాత్మక పాత్ర పోషిస్తున్నాయని, అవయవ పునరుద్ధరణలో వీటి పాత్ర కీలకమని ప్రభుత్వ వైద్యకళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.దుర్గా శ్రీలక్ష్మి అన్నారు. కెబిఎన్ కళాశాల బయోటెక్నాలజీ, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త నిర్వహణలో శుక్రవారం స్టెమ్ సెల్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. దుర్గా శ్రీలక్ష్మి మాట్లాడుతూ రక్త సంబంధిత వ్యాధులు, న్యూరోడిజెనరేటివ్ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధుల చికిత్సకు స్టెమ్ సెల్స్ ఉత్తమ పరిష్కారాలు అందిస్తాయన్నారు. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడం, మరింత సమర్థవంతమైన కణ పునరుద్ధరణ పద్ధతులను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రపంచవ్యాప్తంగా స్టెమ్ సెల్స్‌పై పరిశోధనలు జరుగుతున్నట్లు వివరించారు. శరీరంలోని గాయాల్ని తగ్గించుకోవడానికి, కణాలు పునరుత్పత్తి చేసుకోవడానికి స్టెమ్‌సెల్స్ సహాయపడతాయన్నారు. స్టెమ్ సెల్స్‌ను దానం చేయటం ద్వారా అనేక మంది జీవితాలను కాపాడే అవకాశం కలుగుతుందని, ఈ దిశగా సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వాటి వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు.

ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన, శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన జీవన పద్ధతులు పాటిస్తూ, వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్య సాధన దిశగా భారత ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, శాంతిబాబు, గౌతమీదేవి, జి.సీతారత్నం, బయోటెక్నాలజీ విభాగాధిపతి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - భవానీపురం : ఎంఎల్ఎ సుజనా చౌదరి సౌజన్యంతో నాలుగు స్తంభాల సెంటర్, 39వ డివిజన్ తణుకు వారి వీధిలో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ తణుకు వారి వీధిలో సీసీ రోడ్డుకు రూ 11.77 లక్షలతో నిర్మాణం చేపట్టనున్నట్లు కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ తెలిపారు.

చర్చి ప్రారంభం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలం కేంద్రంలో బేతేలు చర్చి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గాస్పెల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, బిషప్ బి.ఏసుపాదం రిబ్బన్ కత్తిరించి మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు ప్రత్తిపాటి ఇస్సాకు – ఎలిజబెత్ వారిచే స్థాపించిన సంఘానికి వారి కుమారుడు ప్రత్తిపాటి పాల్ ఇమ్మానుయేలు – సుష్మా షారోను దంపతుల చే ఒక శాశ్వత మందిరం నిర్మాణం పూర్తి కావడం దైవ సంకల్పం అని అన్నారు. ఈ మందిరం అనేక ఆత్మల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రార్థనా మందిరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.రత్నాకర్, కె ఎహెస్తేల్, ఆదాంఎలీషా, రెవ జి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

లోన్లు మంజూరుకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బిసి, ఒసి, ఇబిసి, కమ్మ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు కొరకు ఆన్లైన్‌లో చేసుకొన్న దరఖాస్తుదారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. జగ్గయ్యపేట మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గానూ మొత్తం 1020 అప్లికేషన్స్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 620 మంది ఇంటర్వ్యూలకు హాజరవ్వటం జరిగినదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ తెలిపారు.

బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : మండలంలోని ఆంజనేయపురం అంగన్వాడీ కేంద్రంలో చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బాలికలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, ఇరుగుపొరుగుతో ఎలా నడుచుకోవాలి, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి వివరించారు. ఏదైనా సంఘటన, ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తున్నా తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు బాలికలకు సూచించారు. సర్పంచ్ మామిడి కుటుంబ రావు, అంగన్వాడీ కార్యకర్త లలిత, ఎంఎస్ కె.శ్రీలత, పంచాయతీ కార్యదర్శి తేనె నరేంద్ర పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈనెల 12న మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శుక్రవారం వారి నివాసంలో ఆవిష్కరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంకెటిఎన్‌వి.ప్రసాద్, ఆలయ చైర్మన్ కోమరగిరి భరద్వాజ్, ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు, వేద పండితులు కెఎస్ఆర్ అవధాని, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, గుమ్మా వెంకటేష్, బొల్నిడి అప్పారావు, గుడారు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కోడూరు

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అవనిగడ్డ - కోడూరు ప్రధాన రహదారి నిర్మాణం ముందుకు సాగడంలేదు. ప్రభుత్వాలు, పాలకులు మారినా అవనిగడ్డ నియోజకవర్గంలోనే ప్రధాన ప్రధాన సమస్యగా ఉన్న ఈ రహదారి నిర్మాణం మాత్రం చేపట్టడంలేదు. దీంతో నియోజకవర్గ ప్రజలతోపాటు సుదూర ప్రాంతాల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉన్న హంసలదీవి వేణుగోపాల స్వామి ఆలయం, సాగర సంగమం, సాగర తీరానికి వచ్చే పర్యాటకులకు కష్టాలు తప్పడంలేదు. గుంతలు, మొనతేలిన రాళ్లతో ఉన్న ఈ రహదారిపై ప్రయాణాలతో వాహనదారుల ఒళ్లు గుల్లవుతోంది. వాహనాలు దెబ్బతింటున్నాయి. రహదారిపై ప్రయాణ సమయంలో ప్రమాదాలకు గురవుతున్నాయి.


గతుకులమయంగా ఉన్న రహదారి

అవనిగడ్డ -కోడూరు

రహదారి పూర్తయ్యేనా...?

- ప్రభుత్వాలు మారినా పట్టించుకోని వైనం
- ఎన్నో ఏళ్ల నుంచి ప్రయాణికులకు తప్పని కష్టాలు
- కూటమి ప్రభుత్వంలో పనులు పునః ప్రారంభం.. మళ్లీ నిలుపుదల...


ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

రూ.35 కోట్ల అంచనాలతో శంకుస్థాపన

రూ.35 కోట్లతో భారీ అంచనాలతో ఈ రహదారి నిర్మాణానికి 2024 మార్చి 7న అప్పటి వైసిపి ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్ బాబు, సిట్టింగ్ జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అవనిగడ్డలో శంకుస్థాపన చేశారు. అప్పటి వైసిపి ప్రభుత్వం కూడా ఈ రోడ్డు నిర్మాణానికి ముందుగా రూ.16.80 కోట్లు మంజూరు చేసింది.

ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం గ్రామీణాభివద్ధికి, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెబుతోంది. మౌలిక వసతుల్లో రహదారుల అభివద్ధి కూడా కీలకంగా ఉంటుందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో తొమ్మిదేళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న అవనిగడ్డ - కోడూరు రహదారిని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందనే ఆశతో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు. కానీ అధికారం చేపట్టి పది నెలలవుతున్నా ఈ రోడ్డు నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించలేదు. ఇప్పటికే 40 శాతం నిధులు మంజూరైనా నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో ప్రయాణీకులు నరకాన్ని చవిచూస్తున్నారు.

దుస్థితికి వైసిపి, టిడిపి పాలకులే కారణం

కోడూరు రహదారి దుస్థితికి ఇటు వైసిపి పాలకులు, అటు టిడిపి కూటమి పాలకులే ప్రధాన కారణంగా ఉన్నారు. గత వైకాపా పాలనలో ఎన్నికల సమయం దగ్గర పడే ఆఖరి సంవత్సరంలో రాజకీయ అంశంగా రహదారి అభివద్ధికి నిధులు మంజూరు చేయించి పూర్తిగా కాకుండా వదిలేశారు. అలాగే టిడిపి, జనసేన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తరచూ విమర్శలు చేస్తూ రహదారిని అభివద్ధి చేయాలని డిమాండ్లు చేయడం, రహదారిపై నిరసనలు తెలపడం, ముఖ్యంగా వర్షాకాలంలో అయితే రహదారిపై ఏర్పడిన వర్షపు నీటి గుంతల్లో ఈతలు కొట్టి మరీ వినూత్నంగా నిరసనలు చేసి నేడు అధికారం చేపట్టిన పట్టించుకోవడంలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పనులు పునః ప్రారంభం.. మళ్లీ నిలుపుదల...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చొరవతో కోడూరు మండల నాయకులు, ప్రజల వేడుకోలుతో రహదారి పనులను పునః ప్రారంభింప చేశారు. నామమాత్రంగా పనులు ప్రారంభించి మళ్లీ గుత్తేదారు పనులు నిలిపివేశారు. రహదారి పనులు జరిగిన సమయంలో వర్షాలు కురవడంతో వెచ్చించిన ఆరు నుండి ఏడు కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన జి.ఎస్.పి గ్రావెల్ మెటీరియల్ వర్షాలకు కొట్టుకుపోయి నిధులు పనులు వధాగా పోయాయి. దీంతో నిర్మించిన రహదారిపై కంకర రాళ్లు లేచిపోవడం, డస్ట్ (దుమ్ము) లేచిపోతూ మళ్లీ రహదారి కష్టాలు యధాతంగానే తయారయ్యాయి. బస్సులు, పెద్ద వాహనాలు వెళ్తుంటే వాటి వేగానికి దుమ్ము పొగ లేచిపోయి వాహనదారుల కళ్ళల్లోకి, ఒళ్లంతా పడుతూ ప్రమాదకరంగా మారింది. నిత్యం ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, సామాన్య ప్రజలతో పాటు అత్యవసర సమయాల్లో ఉపయోగించే 108 అంబులెన్స్ వాహనాలు వెళ్లడానికి సైతం రహదారి కష్టంగా మారి కంకర రాళ్లు లేచిపోయి, గుంతల మయంగా మారి నిత్య నరకంగా తయారైంది.

ఐదుగురు మృతువాత : పలు వాహనాల ధ్వంసం

అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల కోడూరు మండల ప్రజలే కాక దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కూడా ఈ రోడ్డుకి బలవుతున్నారు. ఎన్నో వాహనాలు ప్రమాదాల బారిన పడతాం, మరెన్నో వాహనాలు నిత్యం ఏదో ఒక రిపేర్ల లతో వాహనదారులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. తుమ్ముదులతో ప్రయాణించడం వల్ల వందలాదిమందికి ఊపిరితిత్తులలో సమస్య వస్తుందని చెబుతున్నారు. ఇప్పటివరకు సుమారు 5 మంది తమ ప్రాణాలను కోల్పోయారు. ఈ కోడూరు అవనిగడ్డ రోడ్డు కోసం జనసేన, తెలుగుదేశం, సిపిఎం పార్టీ లు వివిధ సందర్భాల్లో 12 సార్లు ధర్నాలు, నిరసనలు, నిరసన దీక్షలు చేపట్టారు. అయినా ఇంతవరకు ఈ 13 కిలోమీటర్ల రోడ్డు పని పూర్తవ లేదంటే మనం అర్థం చేసుకోవచ్చు.

ఈ సందర్భంగా ఆర్ అండ్‌బి డిఈని కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి గురించి వివరణ కోరగా కాంట్రాక్టర్కు జూన్ 5 వరకు టైం ఉందని అప్పటిలోగా రోడ్డు పూర్తి చేస్తానని కాంట్రాక్టర్ తెలిపారని, వీలైనంత త్వరగా ఆ రోడ్డు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. ఇప్పటికైనా రోడ్డు పనులు పూర్తిచేసి రహదారికి మోక్షం కల్పించాలని కోడూరు మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.


కాలువలోకి దూసుకెళ్లిన కారు (ఫైల్)



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు (ఫైల్)



ఆందోళన చేస్తున్న జనసేన నాయకులు (ఫైల్)


గతుకులకారణంగా మృతిచెందిన వ్యక్తి (ఫైల్)


మాట్లాడుతున్న ఉపకులపతి కె.రాంజీ

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : దేశం కోసం పనిచేసి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని యువత స్ఫూర్తి గా తీసుకోవాలి అని కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఉద్బోధించారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడం తో పాటు సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన ఘనత బాబూ జాగ్జీవన్ రామ్ కె దక్కుతుందన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వారిలో బాబాసాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ తర్వాత స్థానంలో ఆయన ఉంటారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ దేశం లో హరిత విప్లవానికి ఆద్యుడు జాగ్జీవన్ రామ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత బాబూ జాగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు విభాగాల అధిపతులు, ఆచార్యులు, సహా ఆచార్యులు, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కలంకారీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కలంకారీ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా కలంకారీ పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ కల్పించడం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళాలని కాగిత కష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం పెడన పట్టణంలో దేవాంగకళ్యాణ మండపంలో నిర్వహించిన కలంకార్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో కాగిత కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కలంకారీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వత పరిష్కారంతో పాటు కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని అన్నారు. పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, జువెలరీ పార్క్ అధ్యక్షులు వి వెంకట సుబ్బారావు, కట్టా హేమసుందరమూర్తి, ఊటుకూరి శ్రీగిరి పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మోపిదేవి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించుటకు దివీస్ లేబరేటరీస్ సంస్థ ముందుకు వచ్చింది. దివిస్ సౌజన్యంతో రెండు జల ప్రసాదం ప్లాంట్స్ ఏర్పాటు చేయుటకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. మొదటిది ఆలయం ఎదురుగా కొత్తగా నిర్మించే వసతిగదుల సముదాయం దగ్గర, రెండోది టిటిడి కళ్యాణమండపం దగ్గర ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ అధికారులు దివీస్ లేబరేటరీస్ యాజమాన్యం పాల్గొన్నారు.

గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రవి



ప్రజాశక్తి -నందివాడ : గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా చాట్రగడ్డ రవి నియమితులయ్యారు. ఈయన గతంలో నందివాడ మండల ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

డిఎస్‌సిలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) :కష్ణాజిల్లాలో గల బిసి, ఈ.డబ్ల్యు.యస్. (ఇ.బి.సి.)కు చెందిన అభ్యర్థులకు డియస్‌సి 2025 రిక్రూట్ మెంట్ పరీక్షలకు ఆన్లైన్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు టెట్ పరీక్షలలో అర్హత పొందిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికారి జి. రమేష్ తెలిపారు. ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ పొందగోరు వారు టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. బిసి, ఈ డబ్ల్యూ ఎస్ (ఈ బి సీ) కేటగిరీలకు చెందిన అర్హత కలిగిన, ఆసక్తిగల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ సొంత జిల్లాల్లోనే ధరఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తు చేసుకోను అభ్యర్థులు కుల ధవీకరణ పత్రం, ఆదాయ ధవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్ మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించిన ధ్రువ పత్రాలు సమర్పించాలన్నారు. కాబట్టి అర్హత కలిగిన వారు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికారి, కష్ణాజిల్లా, మచిలీపట్నం . వారి కార్యాలయంలో ధరఖాస్తులు పొందవచ్చున్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-గన్నవరం : పిల్లలకు హక్కులు ఉంటాయని, వాటిని తెలుసుకొని ఉపయోగించుకోవాలని గన్నవరం కోర్టు న్యాయమూర్తి జయలక్ష్మి అన్నారు. దావాజీ గూడెం లోని బీసీ హాస్టల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి రవికుమార్ అధ్యక్షత వహించారు. జడ్జి మాట్లాడుతూ... పిల్లలను జాగ్రత్తగా చూడాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. పిల్లలు ఏమైనా తెలియక తప్పులు చేస్తే మంచి మాటలతో సరి చేయాలన్నారు. పిల్లలను కొట్టడం తిట్టడం చేయకూడదన్నారు. అలా చేస్తే పిల్లల హక్కులకు భంగం వాటిల్లినట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వేణుబాబు, ప్రకాశరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం : అలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం అని ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది ముక్తార్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరు ఎన్ని చట్టాలు చేసుకున్నా, ఎన్ని బిల్లులు పాస్ చేసుకుంటారో చేసుకోండంటూ ఎద్దేవా చేశారు. ఇలాంటి ఆరాచక బిల్లులు చూస్తుంటే రాబోయే రోజుల్లో ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్ర చేస్తున్నారేమో అనిపిస్తుందని అన్నారు. ప్రస్తుతం లౌకిక వాదులు అంతా గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఈ దేశాన్ని లౌకిక వాదులే పరిపాలిస్తారు అనటంలో సందేహం లేదు. రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ చేస్తున్నా నల్ల చట్టాలను తిప్పికొడతామని పేర్కొన్నారు.

టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - తిరువూరు : టిప్పర్ ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన తిరువూరు బైపాస్ రోడ్డులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరువూరు రాజుపేటకు చెందిన షేక్ సుబానీ (21) బస్టాండు సెంటర్‌లో ఒక జ్యూయలరీ షాపులో గుమస్తాగా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడిని బైపాస్ రోడ్డులోని ఇంటి వద్ద బైక్‌పై దింపి వస్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుబానీ తల చితికిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సుబానీ తండ్రి ఉస్మాన్ 5 సంవత్సరాల క్రితం ఖమ్మం జిల్లా ముత్తగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. తండ్రి మరణానంతరం సుబానీపైనే కుటుంబం ఆధారపడగా, అతని మరణంతో ఆధారం కోల్పోయింది. కేసు నమోదుచేసి మృతదేహానికి ప్రభుత్వ ఆసు పత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

6న చెస్ పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎన్టీఆర్ జిల్లా అండర్ – 7 బాల,బాలికలకు చదరంగం ఎంపిక పోటీలను ఈనెల 6 వ తేదీన నగరంలోని ఎల్ ఐ సి, కాలనీ విజయవాడ నందు, సక్సెస్ చెస్ అకాడమీ, ది విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ డైరెక్టర్ %ూా% రవి గారు మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా, మందుల రాజీవ్ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే చిన్నారులు జనవరి 1 తేదీ 2018 తరువాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. క్రీడాకారులు తమ సొంత చదరంగం కిట్లతో 6 వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని కోరారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను 5 తేదీ సాయంత్రం 5 గంటల లోపు %ఖజూఎప్ప‌పం.శీత్ర% మరియు 90 30 30 88 11 ఫోన్ నెంబర్లు ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.

ఘనంగా క్రీడా వార్షికోత్సవం

ప్రజాశక్తి - జి.కొండూరు : క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి తోడ్పడతాయని సినీ నటుడు అంబటి అర్జున్ అన్నారు. స్థానిక ఎస్ఎస్ఆర్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన క్రీడ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాణించిన విద్యార్థులకు జ్ఞాపిక ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ సందర్భంగా 1994 –95 పూర్వ విద్యార్థులు క్రీడా పరికరాలకు, టీం రమణ యూత్ సభ్యులు రూ.10వేలు అందజేశారు. విజేతలకు బహుమతులు క్రీడా ప్రాంగణం ఏర్పాట్లకు టెంట్ సామాన్లను పజ్జూరు విజయ్, విద్యార్థులకు తల్లిదండ్రులకు విందు ఏర్పాట్లను పిడిఆర్ సీజర్ రెడ్డి కె.మాధవరావు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీలత టిడిపి నాయకులు ఉయ్యూరు వెంకట నరసింహారావు అంకెం ఇందిరా ప్రియదర్శిని తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.



బహుమతులందుకున్న విద్యార్థులు

వక్ఫ్ చట్టసవరణకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ



ఇబ్రహీంపట్నంలో కరపత్రాలు పంచుతున్న దృశ్యం



జగ్గయ్యపేట



విజయవాడ మారుతీనగర్‌లో

విజయవాడ : లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా శుక్రవారం మారుతీనగర్ మసీదు వద్ద విజయవాడ తూర్పు సిటీ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచారు. మొగలరాజపురం మురహరి, కాలేషా, వెంకట్రావు పాల్గొన్నారు. ముస్లిం సోదరులు సహకరించారు. **ఇబ్రహీంపట్నం :** లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేక నిరసనలో భాగంగా శుక్రవారం కొండపల్లి మషాఖిఫ్ మస్జీద్ వద్ద సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరపత్రాలు పంపిణీ చేశారు. లౌకిక విలువలకు, మైనారిటీ ప్రజానీకానికి అండగా ఉండాలని సిపిఐ(ఎం) విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందన్నారు. ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదన్నారు. ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడిం దన్నారు. మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయన్నారు. దీనిపై ముస్లింలే కాకుండా లౌకిక శక్తులు సమైక్యంగా ముందడుగు వేయాలని కోరారు. సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, కమిటీ సభ్యులు ఎస్‌కె బాషా, పార్టీ సభ్యులు ఎన్.బాబ్జీ, ముస్లిం మైనార్టీ పెద్దలు అజ్మతుల్లా, రషీద్, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేక నిరసన కార్యక్రమంలో భాగంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట పట్టణంలోని మస్జీదుల వద్ద సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు వివి రాంప్రసాద్, రావెళ్ళ శేషు, బూసమ్మ, షేక్ మేరా సాహెబ్ పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని కార్పొరేట్ల నుండి కాపాడాలి



మాట్లాడుతున్న కేశవరావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అత్యధిక ప్రజానీకం వ్యవసాయం జీవనాధారంగా ఉన్న వ్యవసాయదారులు, కార్మికుల ప్రయోజనాలకు కేంద్రం భంగం కలిగిస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీల సంయుక్త సమావేశం ఇబ్రహీంపట్నం ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకట్రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేశవరావు మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు సరైన మద్దతు లేనందున రైతాంగానికి ఏటా సుమారు రూ.3 లక్షల కోట్ల మేర నష్టం వాటిల్లుతుందని డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ రైతు కమిషన్ సిఫార్సులు అమలు చేసి ఉత్పత్తి వ్యయానికి 50శాతం కలిపి చట్టబద్ధ ఎంఎస్‌పిలను ప్రకటించాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు చీడపీడలు అధిక ధరలు, రుణభారాల వల్ల లక్షలాదిమంది రైతులు ఆత్మహత్యలకు పాలపడుతున్న నేపథ్యంలో రైతుల బకాయిలను మాఫీ చేయాలని కోరారు. చింతలపూడి ప్రాజెక్ట్ పనులను వెంటనే పూర్తి చేయాలని పులిచింతల ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులను పూర్తి చేసి వైకుంఠపురం బ్యారేజీ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు పానెం ఆనందరావు, రుక్మిణి, గడ్డం ప్రభాకర్, లంకా వెంకటేశ్వర్లు, అప్పిరెడ్డి, రైతు సంఘం నాయకులు కోదూరు పిచ్చేశ్వరావు, మాధవరెడ్డి రామకృష్ణ, సాంబారు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, చిన వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఎంపిపి స్కూల్ 60వ వార్షికోత్సవం



విద్యార్థులకు బహుమతులిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గండేపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 60వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేరుగు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ బి.బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి జడ్‌పి హెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, సి హెచ్.రామకృష్ణ, స్కూల్ కాంప్లెక్స్ సెక్రెటరీ సి హెచ్.విక్టర్ నగేష్ బాబు, గండేపల్లి గ్రామ పెద్ద మండదపు రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ ఐ.తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన



ప్రజాశక్తి-విజయవాడ : ప్రజలకు భారమవుతున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దని, విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సింగ్‌నగర్ 60 డివిజన్ బి బ్లాక్ లో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు ఎస్.కె పీరు సాహెబ్ మాట్లాడుతూ ప్రజలకు భారమైన విద్యుత్ స్మార్ట్‌మీటర్లను గృహాలకు బిగించవద్దని అన్నారు. అలాగే పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం బాటలోనే కూటమి ప్రభుత్వం కూడా పయనిస్తూ ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ప్రతిపాదనని తీసుకొచ్చిందని, శిరిడి సాయి ఎలక్ట్రానిక్స్‌తో ఒప్పందం చేసుకొని రూ. 1750 కోట్ల ముడుపులు ఆనాడు చేతులు మారాయని స్వయంగా అమెరికా కోర్టులోనే వెల్లడయిందన్నారు. అయితే ప్రజలకు భారమైన స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని నేటి మంత్రి, ఆనాటి టిడిపి నాయకులు లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందేనన్నారు. ఒక వైపున ధరలు, మరొక వైపున రాబడి తగ్గిపోయి ప్రజలు కష్టాలలో ఉన్నారని, ఎడాపెడా విద్యుత్ భారాలు వేయటం మానుకోవాలని డిమాండ్ చేశారు.స్మార్ట్ మీటర్లు రద్దు చేసి, పెంచిన కరెంట్ చార్జీలు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు సిపిఎం నాయకులు సత్య శ్రీను. ఎస్ అప్పన్న పాల్గొన్నారు.

సమతా దినోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయ సమతా దినోత్సవాన్ని మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రాం జయంతి చిత్ర పటానికి విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పూలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు ఎస్.వి.బి.రాజేంద్ర ప్రసాద్, ఎం.రాంప్రదీప్, ఎస్.రామారావు, డి.సుదర్శన్, ఎం.సాంబశివరావు, బి.రాము, వై.ప్రసన్న, ఎం. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం కంభంపాడు గ్రామానికి చెందిన ఉయ్యూరు అప్పారావు సరిత దంపతులు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి రూ.15 వేలు గోశాల సంరక్షణ పథకానికి రూ.15 వేలు విరాళంగా అంద జేశారు. ఆలయ ఎఇఒ తిరుమలేశ్వర్ చేతుల మీదుగా అందజేశారు. ఆలయ అధికారులు శేష వస్త్రాలతో, ప్రసాదాలతో సత్కరించారు.

7న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - తిరువూరు : బిసి, ఇబిసి, కాపు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 7న తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తు న్నట్లు కమిషనర్ లోవరాజు తెలిపా రు. తిరువూరు ఎస్‌బిఐ మెయిన్, ఇండియన్ బ్యాంకు, ఎస్బిఐ ఏడీబీ రాజుపేట, యూని యన్ బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ అధికా రులు ఉదయం 10 గంటలకు నగర పంచాయతీ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలలో అభ్య ర్థుల్ని ఎంపిక చేస్తారన్నారు. ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ధృవ పత్రా లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

6న సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 6న కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నగరాల సీతారామస్వామి మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పిసి) చెప్పారు. శుక్రవారం రామాలయం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు కొత్తపేట బ్రాహ్మణ వీధిలో వేంచేసి ఉన్న శ్రీ నగరాల సీతారామస్వామి బ్రహ్మోత్స వాస్తర్గత కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు.

పెండింగ్ దస్త్రాలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్లో పెండింగ్లో ఉన్న పలు అంశాలకు చెందిన దస్త్రాలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించి పెండింగ్లో ఉన్న దస్త్రాలను సమీక్షించారు. కారుణ్య నియామకాలు, భూ సంబంధ సమస్యలు, పిజిఆర్ ఎస్ అర్జీలను, సిబ్బంది ఫిర్యాదులు, పదోన్నతులు తదితర అంశాలకు సంబంధించిన దస్త్రాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.

స్ఫూర్తిప్రదాత చింతపల్లి లక్ష్మారాయుడు

ప్రజాశక్తి-గన్నవరం : పేద ప్రజల శ్రేయస్సు కోసం అనునిత్యం తపిస్తూ ఎర్రజెండా చేతబూని, ఎందరికో స్ఫూర్తినిచ్చిన గొప్ప నాయకుడు చింతపల్లి లక్ష్మా రాయుడు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహా రావు అన్నారు. శుక్రవారం బుద్ధవరం గ్రామంలో స్థూపం వద్ద చింతపల్లి లక్ష్మారాయుడు వర్ధంతి కార్యక్రమం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆంధ్ర ప్రాంతంలో నేలకొరిగిన తొలి అమర వీరుడు, తన సోదరుడు చింతపల్లి పాపారావు స్ఫూర్తితో లక్ష్మారాయుడు విద్యార్థి దశలోనే ఎర్ర జెండా చేత బూని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాల బాటలో నడవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు కొండా వీరాస్వామి మాట్లాడుతూ.. అగ్రవర్ణ ధనిక రైతు కుటుంబంలో పుట్టినా అనునిత్యం పేదల పక్షాన నిలిచారని తెలిపారు. పాలేర్లు, రైతులు, కౌలుదారుల సమస్యల పరిష్కారానికి సాగే ఉద్యమాల్లో ముందు భాగాన నిలిచేవారని గుర్తు చేశారు. బుద్ధవరం పంచాయతీ అభివృద్ధిలో లక్ష్మారాయుడు పాత్ర ఎంతో ఘననీయమైనదని వివరించారు. బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ మాట్లాడుతూ.. పేదల సాగు భూములు, ఇళ్ల స్థలాల సమస్యలు, విమానాశ్రయ విస్తరణ బాధితుల తరుపున నిలిచి పోరాడారన్నారు. గన్నవరం ప్రాంతంలోని బుద్ధవరం గ్రామ పంచాయతీలో అత్యధిక మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించటంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. గ్రామాల్లో అందరినీ కూడగట్టి, ఐక్యంగా నిలబెట్టి, నిధులు రాబట్టి గ్రామాభివృద్ధికి పాటు పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, గండికోట దశరథ రామయ్య, నక్కా రామారావు, తాడిశెట్టి శివయ్య, కోపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు నక్కా కష్ణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కృత్రిమ మేథాతో రాణింపు

ప్రజాశక్తి - గుడివాడ : ప్రస్తుత ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద నడుస్తుందని దానికి అనుగుణంగా నేటితరం విద్యార్థిని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవాలని హైదరాబాద్ కార్పొరేట్ ట్రైనర్ వేదాంతం అన్నారు. శుక్రవారం స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో కెరీర్ గైడెన్స్, ప్లేస్ మెంట్ సెల్, ఎం.సి.ఎ. డిపార్ట్మెంటు ముఖ్య అతిథిగా కార్పొరేట్ ట్రైనర్, వేదాంతం ఆధ్వర్యంలో నిర్వహించిన కతిమ మేదస్సుపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులతో కత్రిమ మేధస్సు ప్రయోగాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ జాతీయ రహదారిపై ఉన్న టోల్గేట్ వద్ద నుండి పెనుమూడి బ్రిడ్జి వరకు రహదారికి ఇరువైపులా ఉన్న బడ్డీ కొట్లను, పళ్ళ దుకాణాలను అధికారులు తొలగించారు. ఆ ప్రాంతంలో ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రహదారిని ఆనుకుని రకరకాల వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహన చోదకులు రోడ్డుపైనే వాహనాలు నిలిచి ఉంచడంతో ఇతర ప్రయాణ వాహనాలకు ఇబ్బంది కలుగుతుందని సీఐ యువకుమార్, ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది జెసిబి ద్వారా బడ్డీ కొట్లను, పళ్ళ దుకాణాలను తొలగించారు. దీనితో చిరు వ్యాపారులు తాము ఎవరికి ఇబ్బంది లేకుండా జీవనం సాగిస్తున్నామని, అయినా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నసమారాధనకు విరాళం

ప్రజాశక్తి-పామర్రు(గుడివాడ) : పామర్రు మండలం ఉండ్రపూడి-పోలవరం క్రాస్‌రోడ్‌లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానంలో ఈనెల 5,6, 7 తేదీలలో జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా మహా అన్న సమారాధనకు అక్షయ్ ఫుడ్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రూ.25,678ల చెక్కును విరాళంగా అందజేసినట్లు ఈవో పివిఎస్‌వి ప్రసాదరావు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ తాడిశెట్టి వెంకటేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరరావు, వెన్నా శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఎంఎల్‌ఎకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

విద్యారంగంలో సంస్కరణల నష్టంపై వినతిపత్రం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల వల్ల విద్యారంగానికి కలుగుతున్న నష్టాన్ని నివారించాలని కోరుతూ యుపిఎఫ్ ఆధ్వర్యంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, జిల్లా కార్యదర్శులు జి గోపాలకృష్ణ, ఎస్ వెంకటేశ్వరరావు, జిల్లా అడక్ కమిటీ సభ్యులు శ్రీకాంత్, అవనిగడ్డ మండల శాఖ ప్రధాన కార్యదర్శులు కె జీవేంద్రరావు, బి శివరామకృష్ణ, నాగాయలంక మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి శ్రీనుబాబు, బి సాంబశివరావు పాల్గొన్నారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి మొవ్వ : మొవ్వ మండలంలోని 16 సచివాలయాల పరిధిలోని 21 గ్రామపంచాయితీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై మంజూరైన రుణాలకు శుక్రవారం ఆయా గ్రామాలకు అనుసంధానమైన బ్యాంకర్ల సమక్షంలో ఎంపీడీవో జె విమాదేవి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు మండలంలోని పలు బ్యాంక్ అధికారులు హాజరయ్యారు. అలాగే 16 సచివాలయాల సిబ్బంది దరఖాస్తుదారుల ధ్రువపత్రాలను పరిశీలించారు.

రామారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : వెంగళ రామారావు 20వ వర్ధంతి సభ శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ రామారావు గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడు గ్రామంలో వార్డు మెంబర్‌గా గెలిచి గ్రామ ప్రజానీకానికి ఆయన పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, పార్టీ సభ్యులు యేసయ్య, సాహితీ స్రవంతి నాయకులు లంకా సురేంద్ర, వై కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గౌతమ్‌కు రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసీపీ యువనేత గౌతమ్ కు 2 ప్లస్ టు సెక్యూరిటీ కల్పించాలని మాజీ నీటి సంఘం అధ్యక్షులు వర్రే బసవరావ్ కోరారు. శుక్రవారం అవనిగడ్డ డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి డి.ఎస్.పి విద్యాశ్రీ కి వినతి పత్రం అందజేశారు. అతని వాహనంపై గతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొందని తాజాగా మరోసారి అటువంటి సంఘటన చోటుచేసుకుందని అదేవిధంగా రాజకీయ ప్రత్యర్థుల నుండి స్పష్టమైన బెదిరింపులు వస్తున్నాయని తెలిపారు.

గన్నవరం ఎఎంసి ఛైర్మన్ జనసేనకు కేటాయింపు

- యార్లగడ్డకు ఎదురుదెబ్బ..?

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ పదవి జనసేన పార్టీకి కేటాయిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో బాపులపాడు మండలం కోడూరుపాడుకు చెందిన గరికపాటి శివశంకర్‌ను ఛైర్మన్ గా ప్రకటించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజయవాడ రూరల్ మండలం గూడవల్లి నరసయ్య పేరును ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి లెటర్ పంపారని తెలిసింది. అయితే ప్రభుత్వం జనసేనకు సదరు పదవిని కేటాయించడం నియోజకవర్గం లో చర్చిని అంశమైంది. గరికపాటి శివశంకర్ జనసేన లో రాష్ట్ర నాయకులుగా గుర్తింపు పొందారు. ఇప్పటికే టిడిపిలో వర్గ విభేదాలు ఉన్నాయని, కొంతమంది సీనియర్ నాయకులు యార్లగడ్డకు వ్యతిరే కంగా పనిచేస్తున్నారని పరిశీలకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యే తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన ఏఎంసీ ఛైర్మన్ పదవిని పార్టీ అధిష్టానం జనసేనకు కట్టబెట్టడంతో టిడిపి నేతలు కలవరపడుతున్నారు. విజయవాడ రూరల్ మండలం టిడిపి పార్టీకి బలమైన కేంద్రంగా ఉంది. అలాంటి చోట పదవి దక్కకపోవడంతో ఆ పార్టీ నాయకులు ఏమిటి పరిస్థితి అని మదన పడుతున్నారు. పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చిందన్న చందంగా టిడిపిలో రెండు వర్గాలు ఏఎంసీ పదవి కోసం ప్రయత్నం చేసినా చివరకు అధిష్టానం ఆ పదవిని జనసేనకు అప్పగించింది.


పవన్ కళ్యాణ్‌తో శివశంకర్

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 27 విద్యావసంతాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం క్రీడా, సాహిత్య, సాంస్కృతిక విభాగాలకు సంబంధించి నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. బి.దాసు మాట్లాడుతూ శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సాంకేతిక విద్యా నైపుణ్యంతో పాటు విద్యార్థులకు, అధ్యాపకులకు సాహితీ, సాంస్కృతిక, క్రీడా రంగాలలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు నాణ్యమైన పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం కలగాలంటే విద్యతో పాటు మనోవికాసం, శారీరక దఢత్వం అవసరమని అన్నారు. వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపక అధ్యాపకేతర బందానికి క్యారమ్స్, చెస్, , టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్,వాలీబాల్, క్రికెట్, టోర్నమెంట్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి.కోదండ రామారావు, డా.ఎం.ఆర్. సి. హెచ్.శాస్త్రి,యాజమాన్య సలహాదారులు డా.పి. రవీంద్రబాబు చేతుల మీదుగా అందించారు. ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్, కన్వీనర్ డా.బి.దాసు, కో-కన్వీనర్ డా.టి.శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



బాలోత్సవం నిర్వహణ స్ఫూర్తిదాయకం : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-కోడూరు : చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభ, సజనాత్మకతను ప్రోత్సహిస్తే వారు మహోన్నత స్థితికి చేరుకుంటారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం కోడూరులోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో మండల విద్యా కుటుంబం ఆధ్వర్యంలో బాలోత్సవ్-2025 ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మరెక్కడా లేని స్థాయిలో కోడూరు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ కలిసి గత 7 సంవత్సరాలుగా బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన ఓవరాల్ ఛాంపియన్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఎంఈఓలు టీవీఎం రాందాస్, విశ్వనాధపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, తూర్పు కష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు యాదవరెడ్డి సత్యనారాయణ,

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి : ఎంపిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే అభివద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ తుంగల సుమతి దేవి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఎంపీపీ తుంగల సుమతీ దేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. అయితే మొత్తం 18 శాఖలు ఉండగా అందులో కేవలం 7 శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు పాల్గొనగా మిగిలిన శాఖలకు సంబంధించి అధికారులు గైరాజరవ్వగా వారికి సంబంధించిన కార్యాల యాల్లో పనిచేసే సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. వారు కూడా పూర్తిస్థాయి సమాచారంతో రాకపోవడంతో అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి వారు ఎటువంటి సమాచారాన్ని చెప్పలేకపోయారు. దీనితో కొందరు ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. కాగా మండలంలోని ఒక్క సర్పంచ్ కూడా ఈ సమావే శానికి హాజరు కాలేదు. అదేవిధంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇటీవల కాలువ మరమ్మత్తులకు సంబంధించి ఒకవైపు నుంచి ఉపాధి కూలీలు మరోవైపు నుంచి ప్రొక్లైన్ ద్వారా కాంట్రాక్టర్ పనులు నిర్వహించడాన్ని తప్పు పట్టారు. అది సమాచార లోపం వల్ల జరిగినట్లు సంబంధిత అధికారి బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం మరియా దేవి, డిప్యూటీ తాసిల్దార్ మండలి కేశవి పాల్గొన్నారు.



సాధారణ కాన్పులకు శారీరక శ్రమ చేయాలి


ప్రజాశక్తి - తిరువూరు : సాధారణ కానుపు జరగాలంటే గర్భిణీ దాలిసిన తరువాత విశ్రాంతి తీసుకోకుండా శరీరానికి శ్రమ ఇవ్వాలని వైద్య విధాన పరిషత్ తిరువూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ అండ్ గైనకాలజిస్ట్ డాక్టర్ గార్గేయి సూచించారు. ఆసుపత్రి ఆవరణలో గర్భిణులకు సాధారణ కానుపు ఉపయోగాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సాధారణ కాన్పుల వల్ల తల్లి త్వరగా కోలుకోవడంతో పాటు కాన్పు జరిగిన మొదటి గంటలోనే తల్లి బిడ్డకు పాలు ఇవ్వొచ్చన్నారు. సాధారణ కాన్పుల వల్ల ఆసుపత్రిలో రెండు లేదా మూడు రోజులున్నా సరిపోతుందని, దానివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ శారీరకంగా మానసికంగా బాగా ఎదుగు తారని తెలిపారు. ఆపరేషన్ చేస్తే అంటువ్యాధులు బ్లీడింగ్ మొదలకు సమస్యలు రావచ్చన్నారు. తదుపరి కాన్పులలో కూడా సమస్యలు రావచ్చన్నారు. పరిస్థితులను బట్టి అవసరం అయితేనే ఆపరేషన్ చేస్తామన్నారు. గర్భం దాల్చిన దగ్గర నుండి ప్రసవం సమయం వరకు ప్రతి రోజు శారీరక శ్రమ చేయాలన్నారు. నడక, ఇంటిలో పనులు చేస్తూ ఉంటే ఆపరేషన్ చేయ కుండానే ప్రసవించ వచ్చని గార్గేయి గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్.నాయక్, పాల్గొన్నారు.


తడిచిన మొక్కజొన్న ఆరబెడుతున్న రైతు

అకాల వర్షంతో రైతు కుదేలు

ప్రజాశక్తి - మైలవరం : ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేసే నాధుడు లేకపోవడంతో ప్రకృతి కన్నెర్ర చేయటంతో కర్షకులు తీవ్రంగా నష్టపోతున్నారు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న తడిసింది. ఈదురు గాలులకు మామిడి రాలింది. పది రోజుల నుంచి మైలవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న కోతలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో దళారులు తక్కువ ధరకు అడగటంతో అమ్మలేక కల్లాల్లోనూ, మార్కెట్ యార్డ్‌లోనూ రైతులు మొక్కజొన్నలను ఆరబోశారు. అకాల వర్షానికి తోడు ఈదురు గాలులు రావడంతో రైతులు అర్ధరాత్రి పూట తడవకుండా పంటను కాపాడుకునేందుకు పరుగులు పెట్టారు. మైలవరం మండలంలోని పలు గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నలు పూర్తిగా తడిచాయని దీంతో తడిసిన మొక్కజొన్నలను కొనే నాధుడు లేరని ప్రభుత్వమే ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

వక్ఫ్ భూముల్ని కాపాడుకోవాలి



ప్రజాశక్తి - విజయవాడ. అర్బన్ : వక్ఫ్ భూములు అంటే అల్లాహ్ భూములు అని వీటిని కాపాడుకోవటం ప్రతి ముస్లిం బాధ్యత అని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేట లోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అనుభవిస్తూ అన్యాక్రాంతం చేసిన వారికే భూములు చెందే విధంగా సవరణలు ఉన్నాయని ఇది ప్రమాదకరమైనది అన్నారు . అంటే కాకుండా మరిన్ని వివాదాలకు దారి తీస్తుందని అని తెలి పారు. ముస్లిం సాధి కారిత అంటూనే అధికా రికంగా ము స్లిం సంస్థలో ముస్లిమేతరులకు ప్రాధాన్యత పెంచి వక్ఫ్ బోర్డును బలహీన పరిచారు అన్నారు. వాక్ఫబోర్డ్ యెక్క ఆర్థిక స్వాతంత్ర్యాన్ని నిర్వీర్యం చేసారు అన్నారు. రైల్వే డిఫెన్స్ భూముల తరవాత అత్యధిక భూములు వక్ఫ్ బోర్డు కలిగి ఉందని, అన్నారు. ఏప్పుడైనా ఎక్కడైనా ఏ భూమి నైనా స్వాధీనం చేసుకునే అధికారం ఉందని , వక్ఫ్ భూములు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

శారద హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలపై ఆసక్తి పెంచుకుని ఆల్ రౌండర్లుగా ఎదగాలని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కుందా రామ నారాయణ అన్నారు. గాంధీనగర్‌లోని శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ 16వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రామ నారాయణ మాట్లాడుతూ శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యను అభ్యసించేవారు నేడు ఏంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. తమ పాఠశాల స్థయించిన నాటి నుండి నేటి వరకు ఉన్నత విద్యను అందిస్తూ ఎంతో మందిని చక్కటి పౌరులుగా తీర్చిదిద్దిన నట్లు తెలిపారు. రానున్న కాలంలో విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞాన్ని అందించేందుకు తమ సొసైటీ విశేష కృషి చేస్తుందని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎన్.మూర్తి మాట్లాడుతూ శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వారా చక్కటి విద్యను అందిస్తున్నామని, నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో తరగతులను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు బి.వి.ఎస్.లింగ మూర్తి, సొసైటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్.అర్చన, బి.వరలక్ష్మి, పి.నరసింహారావు, పి.శ్యామ్ ప్రసాద్, ఎన్.జె.ఎన్.శర్మ, పలువురు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

కాలం విలువ గ్రహిస్తే విజయం సొంతం : శివకుమార్



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ సాంకేతిక యుగంలో వచ్చే ఇరవై ఏళు క్లిష్టకాలమని, కాలం విలువ గ్రహించి ఎవరైతే సమయాన్ని సక్రమంగా పెట్టుబడి పెడతారో వారినే విజయం వరిస్తుందని ది టైమ్స్ గ్రూప్ సిఇఒ శివకుమార్ సుందరం అన్నారు. శుక్రవారం విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 50వ వార్షిక దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుందరం మాట్లాడుతూ తాను సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థినని చెప్పారు. జీవితం పట్ల ప్రతి ఒక్కరికి స్పష్టమైన దృక్పథం ఉండాలని, దానికి నైపుణ్యాలు తోడయితే జీవితంలో బోలెడు అవకాశాలు వెదుక్కుంటూ వస్తాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ 1975లో స్థాపించిన సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గత 50 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో 18 విద్యాసంస్థలను విజయవంతంగా విలువలతో నడుపుతోందన్నారు. మీడియా దిగ్గజం శివకుమార్ సుందరాన్ని అకాడమీ కార్యదర్శి పాలడుగు వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ నిమ్మగడ్డ లలితప్రసాద్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్ సి.జంపాల ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బెస్ట్ టీచర్ అవార్డును ఆంగ్ల శాఖాధిపతి డా. శ్రీలత, బెస్ట్ విభాగం పురస్కారాన్ని కంప్యూటర్ విభాగాధిపతి డాక్టర్ రవికిరణ్, డిప్యూటి హెడ్ సుధీర్‌లకు, సపోర్టింగ్ స్టాఫ్ అవార్డును కష్ణారావుకు సుందరం అందచేశారు. తొలుత జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినులు ప్రదర్శించిన శివోహం, శ్రీనివాస కల్యాణం తదితర శాస్త్రీయ నృత్యాలు అందరినీ అలరించాయి. అంతకు ముందు వెబినార్ హాలులో సుందరం వ్యక్తిత్వ వికాస అంశాలను అన్వయిస్తూ సందేశాత్మక ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చి ఆకట్టుకున్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సిఐటియు


మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గ సిఐటియు సమావేశం జి.నాగేశ్వరి అధ్యక్షతన శుక్రవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరావు మాట్లాడుతూ కేంద్రాల్లోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర సమైక్య ప్రజా సంఘాలు, మే 20 తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 29 ప్రస్తుత కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు రెబల్ కోడ్లను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. ముఖ్యంగా ఇవి పనిగంటలను, కనీస వేతనాలను, సామాజిక భద్రతను, కార్మికుల యొక్క సంఘట హక్కు, సమ్మె హక్కు వంటి అంశాలపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమలా మాట్లాడుతూ ఈసీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అమలు చేస్తున్న అన్ని చర్యలు కార్మిక సంఘాలను బలహీన పరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, జగ్గయ్యపేట మండల నాయకులు, ఆర్ శేషుకుమార్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం వెంకటరమణ, కె.బేబీ రాణి, సుజాత, సత్యవతి, సుధారాణి, కనకదుర్గా, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, మండలాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

క్యాబ్ డ్రైవర్ల పోరాటానికి మద్దతు : సిఐటియు



మాట్లాడుతున్న దుర్గారావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

ప్రజాశక్తి - విజయవాడ : ఓలా, ఉబర్ క్యాబ్ డ్రైవర్లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 3 నుంచి గుంటూరు, విజయవాడలో ఓలా, ఉబర్ సర్వీసులను నిలిపివేస్తూ పోరుబాట పట్టిన క్యాబ్ డ్రైవర్లకు ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె .దుర్గారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు తెలిపారు. స్థానిక బి.ఆర్.టి.ఎస్ రోడ్డులోని నండూరి ప్రసాద్ రావు భవన్ సి.ఐ.టి.యు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ ఓలా, ఉబర్ క్యాబ్ డ్రైవర్లను ప్రైవేటు సంస్థలు నిలువుగా దోచుకు తింటున్నాయన్నారు. 30శాతం కమిషన్ల పేరిట,యాప్ ఉపయోగానికి ప్రతి రోజు డ్రైవర్లు డబ్బు చెల్లించాలని (ఓలా ,ఉబర్ పాస్ లు) నిబంధన చేర్చడం తీవ్రంగా డ్రైవర్ల జేబులు ఖాళీ చేస్తుందన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న క్యాబు ఇతర ఆన్లైన్ సర్వీసుల కోసం ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ గత అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వమే ఒక యాప్ తీసుకొచ్చి డ్రైవర్లను ప్రైవేటు సంస్థల కమీషన్స్ నుండి రక్షించాలని డిమాండ్ చేస్తూ వస్తుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ పోరాట ఫలితంగా యాప్ ని తీసుకురావడానికి అంగీకరించడం మంచి పరిణామం అని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఓలా,ఉబర్ సంస్థలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. హనుమంతరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నర్రా రాంప్రసాద్, గుంటూరు జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.

యోగా మంచి లక్షణం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సహజయోగాన్ని ఆచరించటం ద్వారా ప్రతి ఒక్కరిలో మంచి లక్షణాలు అలవడతాయని సహజ యోగ ధ్యాన కేంద్రం రాష్ట్ర కో ఆర్డినేటర్ కల్లూరి రామకృష్ణ అన్నారు. హెచ్‌హెచ్ మాతాజీ నిర్మలాదేవి సహజయోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4నుంచి 10వ తేదీ వరకూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో జరగనున్న సహజయోగ చైతన్య ప్రచార రథ యాత్ర తెలంగాణా రాష్ట్రం నుంచి ఎన్‌టిఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట మీదుగా నందిగామ, కంచికచర్ల మీదుగా విజయవాడకు చేరింది. జగ్గయ్యపేటలో రామకృష్ణ మాట్లాడుతూ పిల్లల్లో మంచి నడవడికకు, జ్ఞాపక శక్తి పెంపుకు, మానసిక ఒత్తిడి జయించటానికి ధ్యానం ఉపకరిస్తుం దన్నారు. యువతకు సహజయోగ ధ్యాన సాధన వల్ల యువతకు స్థిర చిత్తం లభిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సహజయోగ ట్రస్ట్ మహిళా విభాగం కోఆర్డినేటర్ సుగ్గుల సుధారాణి, ఎన్ఎస్‌పిటి దక్షిణాది రాష్ట్రాలు కన్వీనర్ కె.సుభాషిణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.రామ్మోహనరావు, చిట్టినేని వెంకట్రావు, ఎన్‌టిఆర్ జిల్లా కోఆర్డినేటర్ యర్రంశెట్టి గాంధీ, కె.సౌజన్య, వై.రాజీ, వై.లక్ష్మి, కల్పన, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



'వికాస్' విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్థానిక నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో శుక్రవారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. హైదరాబాద్ వారి రాండ్స్టాడ్ కంపెనీ హెచ్ఆర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. వివిధ పరీక్షల అనంతరం 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎన్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ జీవడ్డీ కాసులు విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్‌గా లక్ష్మీఅనిత



ప్రజాశక్తి - తిరువూరు : తిరు వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా టిడిపి గంపల గూడెం మండల అధ్యక్షులు రేగళ్ళ వీరారెడ్డి సతీమణి లక్ష్మి అనిత నియమి తులయ్యారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ విడుదల చేసిన జాబితాలో లక్ష్మి అనిత పేరు ఉంది. తిరువూరు, గంపల గూడెం, రెడ్డిగూడెం, ఏకొండూరు, విస్సన్నపేట మండలాలు తిరువూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్నాయి. మహిళా కోటాలో లక్ష్మీ అనితకు తిరువూరు ఎఎంసి చైర్మన్‌గా అవకాశం లభించింది. తొలిసారిగా మహిళా చైర్మన్ కావడం హర్షణీయం.